BHARATH SAMACHAR DIGITAL

6, జూన్ 2026, శనివారం భారత్ సమాచార్

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా:** వెల్దుర్తి మండల కేంద్రంలోని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సర అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులు తెలుగు, ఇంగ్లీష్ మీడియాలలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు అదనంగా ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నామని, అత్యాధునిక డిజిటల్ తరగతుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నామని వివరించారు. అడ్మిషన్ల పెంపు కోసం అధ్యాపక బృందం మండలంలోని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తోందన్నారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జూన్ 1 నుంచే రెగ్యులర్ తరగతులు ప్రారంభమయ్యాయని, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా హాజరు కావాలని ప్రిన్సిపాల్ సూచించారు. అర్హులైన నిరుపేద విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

© 2026 Bharath Samachar